జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 24 | మార్చి | 2025 ◆ పేజీలు : 7



## శ్రీరామనవమి రండి

- ముఖ్యమంత్రి, మంత్రులను ఆహ్వానించి ఆలయ ఈవో రమాదేవి
- శ్రీరామనవమి బ్రహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**భద్రాచలం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పుణ్యక్షేత్రమైన శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలకు హాజరుకావాలని ఆలయ ఈవో రమాదేవి వేదపండితులు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని దేవాదాయశాఖామంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు

మిగతా 2 లో...



## నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడానికి...
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం, మార్చి 23 (ప్రజాజ్యోతి ):** రాముడు కొలువైన భద్రాచలంలో నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న 117 డబుల్ బెడ్రూం ఇళ్లను రూ.7.38కోట్లతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి లబ్దిదారులకు అందించడం ఆనందంగా ఉండన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ లబ్దిదారులకు అందించిన ఇండ్లకు అన్నిరకాల వసతిసౌకర్యాలు కల్పించి అందించడం జరుగుతుందని, ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లని కట్టించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసు కున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి రూ.387కోట్లు మంజూరు చేశారని,

మిగతా 2 లో...



## భక్తులు మెచ్చేలా శ్రీరామనవమి ఏర్పాట్లు ఉండాలి...

- వేసవి దృష్ట్యా చలువ పందిళ్లు, తాగునీరు ఎక్కువ చోట్ల అందుబాటులో ఉంచాలి
- అధికారులంతా సమన్వయంతో పని చేయాలి
- శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించి మంత్రి పొంగులేటి

**భద్రాచలం, మార్చి 23 (ప్రజాజ్యోతి ):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం వచ్చే ప్రతి భక్తునికి మెచ్చేలా ఏర్పాటు ఉండాలని, ప్రతి భక్తుడికి తలంబ్రాలు, ప్రసాదం అందించే విధంగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో శ్రీరామనవమి ఏర్పాట్లను గురువారం అయన ఎంపీ పోరిక బలరాం నాయక్ ,స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లతో కలిసి సందర్శించారు. భక్తులకు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా

మిగతా 2 లో...




## గుప్పుమంటున్న...
# గుడుంబా..!

- యథేచ్ఛగా సారా అమ్మకాలు
- సారా తయారీ ఎక్కడ..?

పచ్చని పల్లెల్లో బ్రతుకుతున్న గిరిజన బిడ్డలు కుటుంబాలతో సుఖసంతోషంగా ఉండే విధంగా గ్రామాలలో గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడం లో ఎక్కడో ఓ దగ్గర విఫల మవుతూనే ఉన్నాయి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది అందరికీ తెలిసిన విషయమే వారు అన్నారు.

2 లో..

◆ టేకులపల్లి, ప్రజాజ్యోతి



## శ్రీరామనవమి రండి







(మొదటి పేజీ తరువాయి...)
ఆదివారం ఆహ్వానపత్రికలు అందజేశారు. అనంతరం వేదపండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సీఎంచే ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భక్తులు మెచ్చేలా శ్రీరామనవమి ఏర్పాట్లు ఉండాలి





(మొదటి పేజీ తరువాయి...)
కల్యాణ మండపంలోని భక్తులకు, కల్యాణ మండపం బయట ఉండే భక్తులకు పాలిహౌజ్లు ఏర్పాట్లు చేస్తున్నామని, కరకట్ట పక్కన తక్కువ ఖర్చుతో భక్తులు బస చేయడానికి క్యాంపు షైడ్ హౌజ్ లు ఏర్పాటు చేశామని అన్నారు . ఎండాకాలం వస్తున్నందున భక్తులు వారు బస చేసే ప్రాంతం కల్యాణ మండపానికి రావడానికి రవాణ సౌకర్యం కల్పిస్తున్నామని కల్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. అనంతరం భక్తులకోసం చేపడుతున్న టాయిలెట్లు, వాష్రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు.

# నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





(మొదటి పేజీ తరువాయి...)
ఉగాదిలోగా ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 20లక్షల ఇండ్లు అందించేలా లక్ష్యం పెట్టుకున్నామని దశలవారీగా ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు.

- **డంపింగ్ యార్డులోనే చెత్తను వేసేలా చర్యలు చేపట్టాలి :మంత్రి పొంగులేటి**

భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయకుండా డంపింగ్యార్డులోనే చెత్తను వేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం మనుబోతుల చెరువు వద్ద రూ.1.40 కోట్లతో కొత్తగా నిర్మించిన డంపింగ్ యార్డును మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ కలిసి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా



పొంగులేటి మాట్లాడుతూ పలు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో భద్రాద్రి రాముడి దర్శనానికి వస్తుంటారని, అలాంటి దేవస్థానం ఉన్న భద్రాచలం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉండన్నారు. ప్రతిరోజూ పంచాయతీ అధికారులు ఉదయం, సాయంత్రం వార్డుల్లో తిరిగి చెత్తను ఏ విధంగా సేకరిస్తున్నది అధికారులు పరిశీలిస్తూ ఉండాల న్నారు శ్రీరామనవమి కల్యాణం పట్టాభిషేకం ఉండటంతో అధి కారులు పట్టణంలో చెత్తచెదారం లేకుండా చూడాల్సిన అవసరం ఉండన్నారు.

- **ట్రైబల్ మ్యూజియం పర్యాటకులకు కనువిందు చేసేలా ఉంది :పొంగులేటి**

అనంతరం ట్రైబల్ మ్యూజియంను పొంగులేటి సందర్శించి మ్యూజియం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీపాయింట్, పాతకాలపు ఆభరణాలను కల్చరు సంబంధించి ప్రతి వస్తువును తిలకించారు. కరుణన ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా మ్యూజియాన్ని సుందరంగా తీర్చిదిద్దారన్నారు. చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్. సరదాగా బోటింగ్ చేయడా నిర్మించడం కూడా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందించారు శ్రీరామనవమికి సీఎంచే మ్యూజియం ప్రారంభానికి ప్రయత్నిస్తామన్నారు. మ్యూజియం ప్రాంగణంలో పొంగులేటి సిన్సి పాయింట్లలో ఆయన సెల్ఫీదిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ ఏపీవో విద్యాచందన, డీడీ మణెమ్మ. ఈఈ చంద్రశేఖర్, జిల్లా అధికారులు యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న గుడుంబా..

**టేకులపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి :** పచ్చని పల్లెల్లో బ్రతుకుతున్న గిరిజన బిడ్డలు కుటుంబాలతో సుఖసంతోషంగా ఉండే విధంగా గ్రామాలలో గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడం లో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది అందరికీ తెలిసిన విషయమే వారు అన్నారు. కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా సారా తయారు చేస్తూ గ్రామాలకు, పట్టణాలకు రవాణా చేస్తూ కూలి జీవితాలతో ఆడుకుంటున్న గుడుంబా దందాదారులు పెద్ద ఎత్తున అధికారులు తనిఖీలు నిర్వహించి వీటన్నిటికి చెక్కు పెట్టాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

- **యథేచ్ఛగాసారా అమ్మకాలు**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, తండాలలో యథేచ్ఛగా నాటు సారా అమ్మకాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈ తతంగమంతా తెలిసిన ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యానికి అలవాటు పడ్డ గ్రామాలలోని రోజు వారి కూలీలు తక్కువ ధరకు సారా లభిస్తుండడం తో వాటిని సేవించి అనారోగ్యం మంచాన పడడం, లోకాన్నే విడిచిపోవడం ఇలా జరగడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బంగారు జీవితాలు నాశనం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం,ఎక్సైజ్ అధికారులు గ్రామాలపై దృష్టి పెట్టి నిషేధిత నాటు సారాను మట్టుపెట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

- **సారా తయారీ ఎక్కడ**

మండలంలోని వివిధ గ్రామాలలో, తండాలలో విచ్చలవిడిగా సారా లభించడంతో అసలు ఇది ఎక్కడ తయారు చేస్తున్నారనే అనుమానం ప్రజలలో మొదలైంది. మండల పరిధిలో పదుల సంఖ్యలో గిరిజన తండాలు ఉండడంతో సారా తయారీ అక్కడే జరుగుతుందా లేక రూటు మార్చి గుడుంబా వ్యాపారులు మరెక్కడైనా తయారు చేసి గ్రామాలలో అడ్డాలనుఏర్పాటు చేసుకొని సప్లయ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. సారా తయారీ అంటే ఎక్సైజ్ అధికారులు గిరిజన తండాలపై మాత్రమే దాడులు నిర్వహిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యానికి బానిసైన . అయితే ఇదే సమయంలో మద్యానికి అలవాటు పడ్డ కూలీలు అంత ఖర్చు పెట్టి మద్యం తాగలేక ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేస్తున్నానని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు . దీన్ని ఆసరాగా చేసుకున్న పలువురు గుడుంబా వ్యాపారులు తిరిగి నాటుసారాను తయారు చేస్తున్నట్లు పలువురుఆరోపిస్తున్నారు.గ్రామాలలో నాటు సారాకు అలవాటు పడ్డ కూలీల బలహీనతను ఇంకా కూడా గుడుంబా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నాటు సారాను నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మహిళలు సారా తమ కుటుంబం లోకి ప్రవేశించి ఎప్పుడు చిచ్చుపెడుతుందోని భయాందోళనకు గురవుతున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు గట్టి నిఘా పెంచి అక్రమసారా వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

- **ఎక్సైజ్ సీఐ వివరణ**

ఎన్నో జీవితాలు, బంగారు భవిష్యత్తు ఈ మహమ్మారైనా గుడుంబా జోలికి వెళ్తే రోడ్డున పడతాయని ఎంతో చక్కనైన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పకడ్బందీగా దాడులు నిర్వహిస్తున్న ఏదో ఒక మూల తయారు చేస్తున్నారు. అట్టి విషయాన్ని దాచిపెట్టిన పానకాన్నిగాని, గుడుంబా తయారు చేసే వారి పేర్లు గాని, గుడుంబా రవాణా చేసే వారి పేర్లుగాని మీకు తెలిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియపరచాలని అలా గ్రామ ప్రజలు ఒకరిద్దరిని పట్టించడం వల్ల గుడుంబా అక్రమ దారులకు గుండెల్లో రైళ్లు పరిగెట్టి గుడుంబాను ఆపివేస్తే మంచిదని గుడుంబా దందాను ఆపివేస్తారని అలా గుడుంబా అరికట్టే విషయంలో గ్రామ ప్రజల వంతు ఉంటుందని ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.

# చంద్రబాబు గెలిచినందుకు బాధపడుతున్న కేసీఆర్

**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి:** తెలంగాణలో కెసిఆర్ ఓడిపోయిన దాని కన్న ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు గెలిచినందుకే కెసిఆర్ ఎక్కువగా బాధపడుతున్నారని టిడిపి నాయకుడు ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తను నిలదొక్కుకోవాలనుకున్న ప్రతి సారి చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం కేసీఆర్ కు సర్వసాధారణమైపోయిందన్నారు. తెలంగాణ ఉద్యమం పేరుతో పదేళ్లు పాలించారని, మళ్లీ తెలంగాణ ఉద్యమం చేయాలని అంటున్నా కెసిఆర్ ఎవరికోసం మీ మనుగడ కోసమా, మీ కుటుంబం కోసమా ప్రతిసారి బిఆర్ఎస్ కష్టాల్లో ఉన్నప్పుడు చంద్రబాబును తిట్టాడం ఏమిటని ప్రశ్నించారు. 5 ఏళ్ళు జగన్మోహన్ రెడ్డి అధికారం ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడలేదని, తెలంగాణ ప్రాంతం మా సొంతం ఆంధ్ర పార్టీ తెలంగాణ ద్రోహి అని మీ స్వార్థం కోసం తెలంగాణ ఉద్యమంలో తెలుగు దేశం పార్టీని చంద్రబాబు నాయుడును ఎన్నో మాటలు అన్నారో గుర్తుంచుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణలో అని, ఇక్కడ పుట్టిన తెలంగాణలో తెలుగుదేశానికి పాలించే హక్కు లేదా అని, ఎక్కడో పుట్టిన పార్టీలు తెలంగాణలో హక్కు ఉంటుందని అని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీ టిఆర్ఎస్ ఇతర రాష్ట్రలో పని చేసే హక్కు ఉంటుందా అని, తెలుగుదేశం పార్టీకి ఆ హక్కు లేదా అన్నారు. బిఆర్ఎస్ ను జాతీయ పార్టీ అని మహారాష్ట్రలోని ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందాలేదా అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ వాదాన్ని అడ్డుపెట్టుకోవద్దని, ప్రజలు మీకిచ్చిన 10ఏళ్ల పాలన చాలని ఇంటికి పంపారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంపై విలువ లేనట్టుగా మీ మాట కనిపిస్తుందని, మీరు ఇతర రాష్ట్రాల్లో పార్టీ పెట్టడానికి పనిచేయడానికి లేనిది ఈ రాష్ట్రంలో పరిపాలించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన తెలుగుదేశం పార్టీకి ఉండొద్దనే హక్కు మీకు లేదన్నారు. అధికారం అనుభవించి ప్రస్తుతం ప్రతిపక్ష హోదా ఇస్తే దాన్ని తగ్గట్టుగా పనిచేయకుండా అదే ఫామ్ హౌస్ లో ఉంటూ పదిమందిని కూర్చోబెట్టుకొని ఇక్కడున్న సమస్యల మీద కాకుండా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీపై ఎందుకు అక్కసు వెళ్లగక్కుతు న్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. మరోసారి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పట్ల ఇస్తానుసారంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాకో వాల్సి వ స్తుందని హెచ్చరించారు. ఈ సమా వేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయ కులు చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, టిఎన్ఎ స్ఎఫ్ నాయకులు దాసరి గోపాల కృష్ణ, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, హరిశ్వర్ పాల్గొన్నారు.



## మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి :** పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఘన్ శ్యామ్ లాహోటి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ ఏఐసీసీ సభ్యుడుసంభాని చంద్రశేఖర్ వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్. కె. జానీ, సీనియర్ ఐఎన్టియుసి నాయకులు బి నందకిషోర్, ఎస్. కె. ఇమామ్, అక్కిరాజు గణేష్, గోచికొండ సత్యనారాయణ, గూడా బాబురావు, మహబూబ్, సుదర్శన్ కోరి, వచ్చా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, కడారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం హర్షనీయం




**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి :** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం హర్షనీయమనిమహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు, మాదిగ జెఏసి జిల్లా మహిళా నాయకురాలు బొప్పి సమ్మక్క అలియాజ్ భాగ్య తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ బిల్లుకు సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాదిగ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ తొలి రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్. పిడమర్తి రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకై ఢిల్లీలో, తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో అలుపెరుగని పోరాటాలు ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందన్నారు.

## బిజెపిని ఆదరించేందుకు ప్రజలు సిద్ధం

**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఆదరించినందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి మధ్య పోటీ ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బిజెపికి పట్టం కట్టారన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఆ దిశగా పార్టీ క్యాడర్ పనిచేయాలని సూచించారు. పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవన కొనసాగించేవారికి పోడు భూముల పట్టాలు ఇచ్చినా కానీ ఆ భూములలోకి పోనివ్వడం లేదని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ జిల్లాలో పర్యటించినప్పుడు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతుబంధు ఎక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. సింగరేణి కి పుట్టినిల్లు అయినా ఇల్లందును కనుమరుగు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. సింగరేణి సంస్థ అవినీతిమయంగా మారిందని, ఓసీ ప్రాజెక్టుల కోసం భూములను కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఆగడాలను రాజ్యాంగబద్ధంగా అడ్డుకుంటామని, త్వరలోనే జాతీయ ఎస్సీ, ఎస్టీ బీసీ కమిషన్లను ఇల్లెందుకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పోలీసుల అక్రమ కేసులు పెరిగాయని, గతంలో టిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని విమర్శించారు. ఎమ్మెల్యేలకు అనుకూలంగా వ్యవహరించిన అధికారులను ఎవరు కాపాడరని, కేంద్ర హోం శాఖ మంత్రి, ఎస్సీ ఎస్టీ బీసీ కమిషన్ల దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యమని ఆరోపించారు. హైదరాబాదు నుండి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగతా ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని, ఇక్కడ మాత్రం ఇంకా స్థల సేకరణ కూడా జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిదురివ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేసేందుకు సిద్ధంగా లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొల్లి సంజీవరెడ్డి, విమల్ కుమార్ జైన్, దోమల మహేష్, రేవళ్ల సందీప్, రాహుల్, నరసింహారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి

- **పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్ డిమాండ్.**



**టేకులపల్లి, మార్చి23, ప్రజాజ్యోతి :** మండలంలోని అత్యధిక ప్రాంతంలో ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్నటువంటి నిరుపేద రైతులకు, కూలీలకు రోజు వారి వేతనంగా 600 రూపాయలు ఇవ్వాలని పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, పివైఎల్ టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్ డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించడంతోపాటు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని వారు డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో అనారోగ్యానికి గురైన కూలీలకు ప్రభుత్వమే ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని వారు కోరారు. పని పరికరాలైన గడ్డపారలు, పారలు, తట్టలు తక్షణమే ఉపాధి కూలీలకు ఉచితంగా అందజేయాలన్నారు. కూలీలకు పే స్లిప్పులను అందజేయాలని, అదేవిధంగా వారానికి ఒకసారి పేమెంట్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కూలీలకు సరిపడా వేతనం అందించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. వేసవికాలంలో వేసవి బోనస్ కింద 50% అదనంగా కలిపి చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు బీమా తరహాలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని,దానికి ప్రభుత్వమే నిధులు సమకూర్చాలని వారు కోరారు.ఉపాధి హామీ పథకం పనిని రెండు వందల రోజులకు పొడిగించాలని, కూలీలకు కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలని వారు కోరారు. పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి వేతనాలను నెలనెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు గత సంవత్సరం రావాల్సిన పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

## సేవకు సరైన గుర్తింపు

- **విశిష్ట సేవా సామ్రాట్, బంగారు నంది బహుకరణ**
- **హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**






**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి :** పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక) సేవకు సరైన గుర్తింపు దక్కింది. ఆదివారం హైదరాబాద్ లో లెజెండ్ సోషల్ సర్వీస్ అండ్ కల్చరర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివశక్తి దండు సారయ్య (సారిక) సేవను గుర్తించి విశిష్ట సేవా సామ్రాట్ తో పాటు బంగారు నందిని శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి నేనున్నానని భరోసానిస్తూ, తనకు తోచిన సహాయం చేయడం శివశక్తి దండు సారయ్య (సారిక) మంచితనం, దాన, సేవ గుణానికి నిదర్శనమన్నారు. శివశక్తి దండు సారయ్య (సారిక) సేవా కార్యక్రమాలు చేపట్టి మరెన్నో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. శివశక్తి దండు సారయ్య (సారిక)కు విశిష్ట సేవా సామ్రాట్ తో పాటు బంగారు నంది తీసుకోవడం పట్ల పట్టణ ప్రముఖులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కన్నుల పండువగా రామయ్య నిత్య కల్యాణం



**భద్రాచలం కల్చరల్ , మార్చి 23 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్నజంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సమర్పించిన భక్త రామదాసు భక్తమండలి





**భద్రాచలం కల్చరల్ , మార్చి 23 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో రామయ్య కల్యాణానికి తలంబ్రాల్లో ఉపయోగించే కోటి గోటి తలంబ్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామానికి చెందిన భక్తరామదాసు భక్త మండలి పెద్దసంఖ్యలో భక్తులతో స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలకగా పెద్ద ఎత్తున కోటి గోటి తలంబ్రాలను పూజల అనంతరం స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు భక్తమండలి బృందం సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**భద్రాచలం టౌన్,మార్చి 23 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం గోదావరి బ్రిడ్జి కింద ఓ మృతదేహం లభ్యమైంది. బ్రిడ్జి మీద ప్రయాణించే వాహనచోదకులు మృతదేహాన్నిగుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రికి త రలించారు. మృతు డు ఎరుపురంగు టీషర్టు, నలుపు రంగు షాట్ ధరించి ఉ న్నాడు. అతని చేతిపై రజని అనే పచ్చబొట్టు ఉందని, ముఖం గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉండ టంతో, దుస్తులు, చేతిపై ఉన్న గుర్తులు ఆధారంగా ఆచూకీ తెలిసిన వారు 8712682107కు సమాచారం ఇవ్వాలని భద్రాచలం పోలీసులు కోరారు.

# భగత్ సింగ్ స్ఫూరితో ఉద్యమించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవి

**భద్రాచలం టౌన్, మర్చి 23(ప్రజాజ్యోతి ):** భగత్ సింగ్ వర్ధంతి సభ ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవి కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భగత్ సింగ్ అసమాన పోరాటం, స్పందించే తత్వాన్ని అంతా అలవాటు చేసుకుని అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ వారి పోకడలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన మహోన్నత యువకిషోరం భగత్ సింగ్ అన్నారు. వారు చేస్తున్న అరాచకాలు, అన్యాయాలను ఎదురొడ్డి తుపాకీ గొట్టంతోనే న్యాయం సాధ్యమని భావించి సాయుధ పోరాటానికి ఆనాడే ఆయన శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన పోరాటం నేటి యువతకు ఎంతో ఆదర్శమని, అనేక మంది విప్లవకారులకు భగత్ సింగ్ అజ్ఞాత గురువని చెప్పారు. అన్యాయాలపై పోరాడే తత్వం అక్రమాలను ప్రశ్నించే గుణం ఉన్న సింగ్ అనతి కాలంలోనే తన సహచరులతో పాటు ఉరికంబం ఎక్కారని, ఆ నాడు కూడా ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికొయ్యవద్దకు నడుచుకుంటూ వెళ్లారని చెప్పారు. నేటి యువత భగత్ సింగ్ విప్లవస్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్విఎన్ నాయుడు, మహేష్, రాజ, కంభంమెట్టు శ్రీనివాస్, నత్తినీడు సాయిరాం, బానోత్ మహేష్, సాయిశివ, కుమారి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రజల హృదయాల్లో భగత్, రాజగురు, సుఖ్ దేవ్ శాశ్వతంగా నిలిచిపోతారు



**భద్రాచలం టౌన్,మార్చి 23 (ప్రజాజ్యోతి ) :** భారత ప్రజల హృదయాల్లో భగత్సంగ్, రాజగురు, సుఖ్ దేవ్ లు శాశ్వతంగా నిలిచిపోతారని పీడీ యస్ యు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శివప్రశాంత్, రామ్ చరణ్ అన్నారు. ఆదివారం భగత్సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్యూ ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో భగత్సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన విప్లవవీరులని కొనియాడారు. స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని, ఆయన అనుచరులు సుఖ్ దేవ్, రాజె గురు లు జీవితంలో అసాధారణమైన త్యాగనిరతితో ప్రాణాలర్పించారన్నారు. నేటి యువత, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

# హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆళ్ళపల్లిమార్చి23.ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండల పరిధిలో మర్కోడు గ్రామం ఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షులు దొడ్డి రాము. కోశాధికారి. ఇనుముల ఇందు కుమార్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ 9% రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంఆర్పిఎస్.. నాయకులు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దొడ్డి రాము..కోశాధికారి ఇనుముల ఇందు కుమార్. గౌరవ సలహాదారు వానపాకుల భాస్కరరావు నాయకులు దొడ్డి సాయిరాం దొడ్డి చరణ్ కీసర అశోక్ కీసరి సిద్ధు కీసరి చింటూ కీసరి రాంచరణ్ బక్కులు. సాయిరాం. రాంచరణ్. సిద్ధు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ



**భద్రాచలం కల్చరల్ , మార్చి 23 (ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోజ్ పంకజ్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడి, ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించగా అర్చకులు ఆయనకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మితాయా రు, శ్రీఅభయాంజనేయస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



**భద్రాచలం టౌన్, మర్చి 23(ప్రజాజ్యోతి):** భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని టిఎన్జీవోస్ కార్యాలయం లో టిఎన్జీవోస్ సెక్రటరి గగ్గురి బాల కృష్ణ,ట్రెజరర్ పడిగ నరసింహారావు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి త్యాగాల ఫలితంగానే స్వతంత్రం సిద్ధిం చిందని అట్టి మహానుభావులఅందరినీ సందర్భోచితంగా మననం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పై ఉన్నదని తెలియజేశారు. ఆయుధమే ఊపిరిగా ఆంగ్లేయులపై అలిపెరుగని పోరాటం చేసి అతిపిన్న వయసులో ఉరి తీయబడ్డ స్వతంత్ర సమరయోధుల్లో అగ్ర అగ్రగన్యుడు భగత్ సింగ్ అని, నేటి యావత్ భారతదేశం మొత్తం గుర్తించవలసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లింగమూర్తి, గాంధీ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో మాడవీధులకు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం

- శ్రీరామనవమి రోజున ముఖ్య మంత్రి చేతుల మీదుగా మాడవీధుల పనుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి





**భద్రాచలం, మార్చి 23 (ప్రజాజ్యోతి ):** ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభి షేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చే యాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార మరియు పౌర సంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యా లయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూ బాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనస భ్యులు తెల్లం వెంకట్రావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్య లను మంత్రికి వివరించారు. అనంత రం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమ న్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. ఎండవేడి అధికంగా ఉన్నం దువలన భక్తులకు శ్రీరామనవమి పం దిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అం దించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూ టేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారు లు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదే శించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుక లకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీ ధుల విస్తరణకు అవసరమైన స్థల సమీ కరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవ మి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతా మని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో దామోదర్ రావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో



**పాల్వంచ(రూరల్ ), మార్చి 23,ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఈ నెల 27 వ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా, ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యం లో ఈరోజు పాల్వంచలో ఉన్నటువంటి యాచకులకి బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నారని అన్నారు ఈ కార్యక్రమం లో మస్తాన్ ఇర్ఫాన్ సందీప్ సారయ్య హరీష్ శ్యామ్ రుత్విక్ నాగరాజు రవి భాషా సౌదు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో ప్రాణా లర్పించిన భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం!



**పాల్వంచ, మార్చి 23,(ప్రజా జ్యోతి ):** పాల్వంచలో స్థానిక టీ యూ సి ఐ కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యూ సి ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ అధ్యక్షతన కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఐ (మాల్ ) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నూప భాస్కర్, కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూభారత స్వతంత్ర సంగ్రా మంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన గొప్ప నాయకున్ని ఈదేశం కోల్పోయిందని అన్నారు, సామ్రాజ్యవాదానికి, పెట్టుబ డుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించి, చిత్రహింసలకు గురై జైలు జీవితం గడిపారన్నా రు, భారతదేశ ప్రజలపై బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్నటువంటి దాడులకు, అరా చకాలకు నిరసనగా పార్లమెంటు నిండు సభలో బాంబులు విసిరిన చరిత్ర భగత్ సింగ్ ది అన్నారు, అంతటి చరిత్ర కలిగిన దీరోదాత్తుడు అయిన భగత్ సింగ్ ను ఇదే రోజున ఉరితీసినారు అన్నారు, భగత్ సింగ్ ను ఆయన అను చరులను చంపడం ద్వారా ఉద్యమాన్ని అణచాలనుకున్న వారి కుయుక్తులు పారాలేదన్నారు, ఆయన మరణంతో ఇంకా దేశంలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి బలపడిందన్నారు, నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని, భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి, మతం విషయంలో రాజీ పడని శత్రువుల్లా వ్యవహరించారో, నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు, నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అన్నారు. నేడు విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయా లని, అప్పుడు మాత్రమే మహానుభావుల అమరత్వానికి సార్థకత ఉంటుందని నేటి విద్యార్థి, యువకులు ఆవైపు అడుగులు వేయాలని వారు పిలుపుని చ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ పాల్వంచ మండ ల కార్యదర్శి పూనెం.రమేష్, మండల నాయకులు రాయబారపు వెంకటే శ్వర్లు, కుంజా భాస్కర్, వేల్పుల రమేష్, నీలం భాస్కర్, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా భద్రాచలం చేరుకున్న భక్తులు

- మూడు రోజుల పాటు నడిచిన షిర్డీసాయి సేవసమితి సభ్యులు



**భద్రాచలం ,మార్చి23, ప్రజాజ్యోతి :** అశ్వారావు పేట పట్టణంలోని షిర్డీసాయి బాబా మందిరం నుండి శ్రీ షిర్డీసాయి సేవసమితి సభ్యులు 58మంది సభ్యులు మూడురోజుల పాటు పాదయాత్రగా భద్రాచలం చేరుకోని శ్రీ సీతారామచం ద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ షిర్డీసాయి సేవసమితి అధ్యక్షులు పంబిహరి మాట్లాడుతు గత 10 సంవత్సరాల నుండి సంవత్సరం శ్రీ షిర్డీసాయిబాబా అనుగ్రహం, ఆశీస్సులతో పాదయాత్రగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి చెంతకు వస్తున్నామని, బాబావారి తరపున గోదావరి మాతకు ప్రత్యేక హరతులతో పాటు చీర, సారే అందించటం ఆనా వాయితీగా వస్తుందన్నారు. భవిష్యత్తులోనూ అదే కోనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పాదయాత్ర సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి సూరిబాబు , విమల శ్రీదేవి, తిరుమలశెట్టి అప్పారావు, పృద్వీ, శ్రీనివాస్ నాయుడు, కన్నెబోయిన రమాదేవి, స్వప్న, పుప్పాల శివశంకర్, పావని, వరలక్ష్మి, , వెంకటేశ్వరరావు, మల్లిక ,అప్పారావు ,శాంతి కుమారి, నాగు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నివాళులు

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**ఆళ్ళపల్లి. మార్చి23. ప్రజాజ్యోతి :** భగత్ సింగ్ త్యాగఫలమే స్వాతంత్ర సమర శంఖారావానికి నాంది పలికిందని సమరయోధుల్లో స్వాతంత్ర కాంక్షను రగి లించిందని దాని ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాష అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని భగత్ సింగ్ విగ్రహానికిపూలమాల సమర్పించి నివా ళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత చిన్న వయసులోనే స్వాతంత్రఉద్యమంలో రాజ్ గురు సుఖదేవ్ లతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించిన వీర యోధుడు భగత్ సింగ్ అని అన్నారు నూనూగు మీసాల ప్రాయంలోని వీటి సామ్రాజవాదుల వ్యతిరేకంగా తన పోరాట పటిమను చూసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు చివరకు పట్టుబడినప్పటికీ క్షమాభిక్ష కోరితే వదిలేస్తామని బ్రిటిష్ వారు అన్నప్పటికీ తలవంచక రాజ్ గురు సుఖదేవ్ లతోపాటు ఉరితాడును ముద్దాడి అమరుడయ్యారన్నారు భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మండల సహాయ కార్యదర్శులు వజ్జా పగడయ్య నరెడ్ల రాంబాబు ఏఐవైఎఫ్ నాయకులు షాహిద్ సిపిఐ మండల నాయకులు కొమరం హనుమంతు ఎస్.కె రహీం యూనిస్ పాషా దీకొండ మల్లేష్ గుంతోజు శివకుమార్ కుంట సహదేవ్ మద్దెల వెంకటేశ్వర్లు కస నబోయిన నరేష్ బిక్షం తదితరులు పాల్గొన్నారు



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్



**టేకులపల్లి,మార్చి 23, ప్రజాజ్యోతి :** మండలం లోని బేతంపూడి దర్గా నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింల తో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ఎంతో కఠిన ఉపవాస దీక్షలతో, ప్రార్ధనలతో ఖురాన్ పాటిస్తు ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని పూర్తిచేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని పేదవాళ్ళకి డ్రై ఫ్రూప్ట్స్,దుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షఫీ, జానీ, ఖాజామోహిద్దిన్,జమాల్, ఖాయుమ్, పాషా,షకీల్, హేసిమ్,సలీం,ఎండి.జవీద్ ,మండల నాయకులు ఈది గణేష్,మాజీ సర్పంచ్ బాబు, పోషాలు,రెడ్యానాయక్, భద్రు, సర్దార్,బానోత్ రవి, మంగీలాల్,దొండ నర్సింహారావు, శివాలాల్, బండారి నర్సింహారావు, ఈర్ల నవీన్, మహేష్,సమ్మయ్య,కుర్ర అనిల్,లింగయ్య,సుధీప్, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సంభాని చంద్రశేఖర్

- పూనెం రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**టేకులపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి :** మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కోయగూడెం గ్రామానికి చెందినపూనెం రామచంద్రయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ చెప్పి చైర్మన్, ఎమ్మెల్యే పున్నెం రామచంద్రయ్య సతీమణి పూనెం పుల్లమ్మ ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని కొయగూడెం వారి నివాసంలో ఆమె చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించి , వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పూనెం సుధీర్, ముక్తాశ్వ రావు, లవకుమార్, కళావతి ,మాజీ సర్పంచ్ కాలే ప్రసాద్ ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో ఖాజా గౌస్





**ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో – ఆర్డినేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య–లక్ష్మి దంపతులను కలిశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్ సయ్యద్ అజామ్, కాంగ్రెస్ నాయకులు కాకటి భార్గవ్, సుదర్శన్ కోరి, మహబూబ్, ముస్లిమ్ కులస్తులు పాల్గొన్నారు.

# కమలాపురం ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో అగ్ని ప్రమాదం

- భయంతో పరుగులు తీసిన విద్యార్థులు
- తప్పిన పెను ప్రమాదం
- దగ్ధమైన స్టోర్ రూమ్



**ములకలపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని కమలాపురం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహం లో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. స్టోర్ రూమ్ లో మంటలు అంటుకొని మిగతా రూమ్ లకు పొగ వ్యాపించడంతో వసతి గృహం లోని విద్యార్థులు భయంతో చెట్లు క్రిందకు పరుగులు తీశారు. వసతి గృహం లొ మొత్తం 230విద్యార్థులు ఉండగా ఆదివారం సెలవు కావడంతో ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం విద్యార్థులు వసతి గృహంలోనే ఉన్నారు. ఇటీవల వసతి గృహం విద్యార్థులకు కొత్తగా పరుపులు రాగా, పాత పరుపులు తీసుకెళ్ళి సెకండ్ ఫ్లోర్ లో ని స్టోర్ రూమ్ లో ఉంచారు. ఆ రూమ్ లో మంటలు లేచి అక్కడ ఉన్న పరుపులు అంటుకోవడంతో మంటలు మూడునాలుగు గంటలైనా అదుపులోకి రాలేదు. విషయం తెలుసుకున్న స్తానిక ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అగ్నిప్రమామక సిబ్బంది చేరుకుని మంటలనుఆర్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం రాత్రి సమయంలో జరిగి ఉంటే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఉదయం పదిగంటల సమయం లో స్టోర్ రూమ్ నుంచి ఒక్కసారి మంటలు చెలరేగడంతో విద్యార్థులను అప్రమత్తం చేసి బయటకు పంపామని ప్రమాదం సమయంలో ఆ రూమ్ లో మూడు వందల పాత పరుపులు, క్రీడా సామాగ్రి ఉన్న ట్టు వసతి గృహం వార్డెన్ నాగ ప్రత్యూస తెలిపారు. సకాలంలో విద్యార్థులను బయటకు తీసుకురావడంతో ఎవరికేమి జరగలేదన్నారు. విద్యుత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే ప్రమాదం సంభవించిందని అన్నారు. వందల మంది విద్యార్థులు ఉండే వసతి గృహం లో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉండటం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## భగత్ సింగ్ ను యువతరం ఆదర్శంగా తీసుకోవాలి

- పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ



**ములకలపల్లి, మార్చి 23, ప్రజాజ్యోతి:** భగత్ సింగ్ ను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ప్రగతి శిల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ అన్నారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభను ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆ సంఘం మండల కమిటి సభ్యులు తురసం రామ్మూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం, బ్రిటిష్ ముష్కరులు అమలు చేసిన అనిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్పూర్తితో సాగిన భగత్ సింగ్ రాజగురు, సుఖదేవులు నేటి విద్యార్థి, యువతరానికి ఆదర్శం కావాలని, అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల పోరాట స్పూర్తితో నూతన యువజన ఉద్యమాలు నిర్మించాలని యువతరానికి పిలుపునిచ్చారు. మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు, స్పార్టకస్ వంటి ఉజ్వల తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండం లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడ్డారని అన్నారు. భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు, మతోన్మాదం, కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి, యువతరం, ప్రజలు భగత్ సింగ్ స్పూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు నూపా సరోజిని, రైతు సంఘం మండల నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, మడకం రాజులు, కీసరి కాంతారావు గ్రామ నాయకులు చుక్క వెంకన్న, పోతుగంటి లక్ష్మయ్య, ఊటుకూరు జోగానందం, మడకం రాజు, కోటోజి ఆదిలక్ష్మి , కడారి మంగమ్మ, అరుణోదయ కళాకారులు వెలకం వెంకటేష్, సోయం రాము, సోయం ఇందు, స్వయం సురేష్, అడమయ్య, రాములమ్మ, లేఖన, రేణుకా, దీపిక, కావేరి, శారద, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఉద్యమ స్పూర్తి తో ఉద్యమాలు కొనసాగిద్దాం

- మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య
- ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి సభ కగాడలతో ర్యాలీ




**ములకలపల్లి, మార్చి 23 ,ప్రజాజ్యోతి:** మతోన్మాదం నుంచి దేశ రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం సెంటర్ లో కగాడలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదులను దేశం నుంచి, బూర్జ భూస్వామ్య శక్తుల నుంచి దేశ ప్రజలను విముక్తి చేయడం ద్వారానే స్వతంత్ర ఉద్యమ లక్ష్యమని భగత్ సింగ్ చెప్పారని అన్నారు. సామ్యవాద వ్యవస్థ ను స్థాపించే కార్యక్రమాన్ని దేశ ప్రజలకు పరిచయం చేసిన గొప్ప యువ మేధావి భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ల ఉద్యమ స్పూర్తితో భవిష్యత్ ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, మతన్మాద, అసమానత, పెట్టుబడిదారీ, విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు ఉద్యమించాలన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు లౌకిక ప్రజాస్వామ్యం కొరకు పోరాటాలు ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కొడ్ లను ఉపసర్మించుకోవాలని డిమాండ్ చేశారు. సోషలిస్ట్ రాజ్య స్థాపనకైనడుం బిగించి నేటితర యువత భగత్ సింగ్ స్పూర్తితో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు మాలోత్ రావూజ, నిమ్మల మధు, పాయం అమల, మంచాల సారయ్య, గోపాగాని లక్ష్మీనరసయ్య, కీసరి వెంకట్రావు, గుగులోతు రవీందర్, గడ్డం వెంకటేశ్వర్లు, మేకల అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, కోరం కనకయ్యల చిత్రపటానికి పాలాభిషేకం



**టేకులపల్లి,మార్చి 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కేఓసీ మైన్ లో సీఎం రేవంత్ రెడ్డి, కోరం కనకయ్యలాచిత్రపటానికి పాలాభిషేకం చేయాలని సెక్రటరీ జనరల్ , మినిమం వేజ్ కమిటీ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఆదివారం ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. కుల గణన చేసి ఎస్సీ వర్గీకరణ , రాజీవ్ యువ వికాస్ కార్యక్రమము కూడా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా మంత్రివర్గ సభ్యులకు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కి కేఓసి నందు ముందుగా మహిళ ఉద్యోగస్తులు శారద తో , రమణ తో ఘనంగా పాలాభిషేకం చేయించారు, అలాగే ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేశారు. బీసీ కుల గణన చేసి తెలంగాణ అసెంబ్లీలో 119 మంది సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేయడం, ఎస్సీ వర్గీకరణ,రాజీవ్ యువ వికాస్ కార్యక్రమం 6000 కోట్లు తెలంగాణ యువకులు పరిశ్రమంలో పెట్టుకోవటానికి ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు లోన్స్ ఇవ్వడం అలాగే తెలంగాణ గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చేసినటువంటి అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది, ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు అధినాయకత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కనకయ్య కూడా ఇల్లందును కాపాడాలని బొగ్గుట యొక్క భవిష్యత్తును కాపాడడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని కార్మికులు ఎట్టి పరిస్థితుల్లో అబద్ధాలు చెప్పే ఇతర యూనియన్ నాయకుల యొక్క మాటలు వినవద్దని సింగరేణి ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు కూడా ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేయబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భూక్య నాగేశ్వరరావు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, రాకం అశోక్ కుమార్ ఫిట్ సెక్రటరీ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మైనింగ్ సత్యనారాయణ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బాసు , రిలేటివ్ షిఫ్ట్ ఇంచార్జ్ రామకృష్ణ , క్లారికల్ స్టాఫ్ రాంబాబు , మైన్స్ కమిటీ సభ్యులు సేఫ్టీ కమిటీ సభ్యులు,షిఫ్ట్ ఇన్చార్జిలు ,ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా కాగడ ల ప్రదర్శన




**టేకులపల్లి, 1మార్చి 23, ప్రజాజ్యోతి:** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికీ వ్యతిరేకంగా, పరాయి పాలన ను ఎదిరిస్తూ నవయవ్వన ప్రాయం లో దేశ స్వాతంత్ర్యం, సమానత్వం కై ఉరికంబమెక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, 94 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాగడా ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొడేం. రవి అధ్యక్షతన జరిగిన సభలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ నేడు దేశంలో భగత్ సింగ్ స్ఫూర్తి తో నేటి విద్యార్థి, యువతరం పోరాడాల్సిన కర్తవ్యం మరింత పెరుగుతూ వస్తుంది అని అన్నారు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం రోజు రోజుకు బుసలు కొడుతూ విషం చిమ్ముతున్నది. అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమెరికాలో ఉన్న విదేశీ యువతీ, యువకులను నిర్దాక్షిణ్యంగా సంకెళ్లు వేసి వారి దేశాలకు గెంటి వేస్తున్నారు. ఇంతటి ట్రంప్ దురహంకారాన్ని ప్రశ్నించాల్సిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం మాట్లాడకపోవడం దుర్మార్గం. భారతదేశంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ ఫాసిస్టు రాజ్యాంగ మార్చడానికి పూనుకుంటుంది. ఇప్పటికైనా యువత పెడదారులు పడకుండా. మన దేశ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత యువతరం తీసుకోవాలి. అందు కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో యువత చైతన్యంతో ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కొడేం. రవి. తోటకూరి. సతీష్, భూక్య. లక్ష్మణ్, హతీరామ్, కొడేం. రామారావు, పూనేం. ప్రశాంత్, మనోజ్, న్యూడేమెక్రసి మండల నాయకులు కల్తి. వెంకటేశ్వర్లు, భూక్య. హర్జ్య,రామచందర్, భూక్య. నర్సింగ్, బాలు, ధర్మపురి రవి,వెంకట్రావు, బాలు, వెంకన్న,శంకర్ తదితరులు పాల్గొన్నారు.